Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India Presents............

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
Postal Regd. No. H/APM/01
Valid upto 12/2009 Posted on 30th of Every Month
Annual Subscription Rs. 50/-

To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org.
E-mail :isaacekusuma@gmail.com
Office : Ph : 98493 85038

Volume : 13 AV - ELUL - 5769 (August 2008) Pages : 4 Issue : 128

హెచ్చరిక : ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని, క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు.

# ఒకే ఒక నిజమైన సమాజము

యషువ మెస్సీయ ఒకే ఒక నిజమైన సమాజమును స్థాపించెను. మీరు ఆ సమాజమునకు చెందియున్నారా? లేనిచో నేడైననూ మీ రక్షణను గూర్చి ఆలోచించి ఆ నిజమైన సమాజమునకు సభ్యులుగా చేరు ప్రయత్నము చేయండి. మతశాఖలలో రక్షణలేదని గ్రహించండి.

**1. ఆ నిజమైన సమాజ స్థాపకుడు యషువ మెస్సీయయే**

- నేను నాసమాజమును కట్టుదును అని అన్నాడు.(మత్తయి 16:18)
- ఆ నిజమైన సమాజమునకు పునాది యషువ మెస్సీయయే. (1.కొరింథి 3:11)
- ఆ నిజమైన సమాజమునకు ముఖ్యమైన మూలరాయి యషువ మెస్సీయయే (ఎఫెస్సీ 2:20)
- ఆ నిజమైన సమాజమునకు శిరస్సు యషువ మెస్సీయయే. (ఎఫెస్సీ 5:23)
- ఆ నిజమైన సమాజమునకు గురువు యషువ మెస్సీయయే. (మత్తయి 23:10)
- ఆ నిజమైన సమాజమునకు బోధకుడును సర్వాధికారియు యషువ మెస్సీయయే.(యోహాను 13:13)
- ఆ నిజమైన సమాజమునకు రక్షకుడు యషువ మెస్సీయయే. (ఎఫెస్సీ 5:24)
- ఆ నిజమైన సమాజమును తన స్వరక్తమిచ్చి సంపాదించుకొనెను. (అ॥కార్య 20:28)

**2. ఆ నిజమైన సమాజము ఎప్పటి నుండి ఉన్నది?**

- బాప్తీస్మమిచ్చు యోహాను బాప్తీస్మమిచ్చు నాటినుండి ఉంది.
- మెస్సీయ మరణానంతరం సబ్బాతునకు కూడినది.(లూకా 23:56)
- మెస్సీయ మరణానంతరం పెంతెకోస్తు పండుగ నాడు 120 మందితో కూడినది.(అ॥కార్య2:1)
- పెంతెకోస్తు పండుగ నాడు 3,000 మంది చేర్చబడిరి. (అ॥కార్య 2:41)
- తరువాత అనేక మంది చేర్చబడినారు.(అ॥కార్య 2:47, 4:4, 5:14, 6:1,7 - 8:12-14,38, 9:18,31,42, 10:47,48, 11:21,26, 12:24, 13:12,43, 48, 14:1,21, 16:5,14-15, 32-34, 17:4,5,11,12,34, 18:4,8, 19:6, 21:20.

**3. బైబిలు క్యాలెండరును కలిగి ఉన్నది.**

- పెంతెకోస్తు పండుగ (అ॥కార్య 2:1, 20:16, 1.కొరింథి 16:9)
- పులియనిరొట్టెల పండుగ దినములు (అ॥కార్య 12:3, 20:6, 1.కొరింథి 5:7,8)
- పస్కాపండుగ (అ॥కార్య 12:4, 1.కొరింథి 5:7)
- పాపప్రాయశ్చిత్తార్థ దినము (ఉపవాసదినము) (అ॥కార్య 27:9)
- పర్ణశాలల పండుగ (అ॥కార్య 18:21 ఈ వాక్యం ఇంగ్లీషు బైబిలు లో చూడండి.)

**4. ఆరాధన దినము - సబ్బాతు దినము (లూకా 23:56)**

సమాజముగా కూడుట, హెబ్రీ 10:24, సి.పి. లేవీ 23 అధ్యాయం. 1 కొరింథీ 14:26, 11:17.

- యెరూషలేములో నపుంసకుడు ఆరాధించుట అ.కార్య 8:27
- యెరూషలేములో సౌలు ఆరాధించుట. అ.కార్య 24:11
- నియామక కాలమైన వారముల పండుగ (అ॥కార్య 2:1)
- దమస్కులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 9:20)
- యెరూషలేములోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 9:26)
- యూదయ, గలిలయ, సమరయ దేశములలోని సమాజమందిరము లో ఆరాధన (అ॥కార్య 9:31)
- సిరియాలోని అంతియొకయ సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 13:1-3, 13-15).
- సలమీలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 13:5)
- పిసిదియలోని అంతియొకయ సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 13:14,42,44)
- ఈకొనియలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 14:1)
- పెర్గెలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 14:25)
- మాసిదోనియాలోని ఫిలిప్పి సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 16:12,13)
- థెస్సలోనికలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 17:1-4)
- బెరయలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 17:10)
- ఏథెన్సులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 17:17)
- కొరింథులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 18:1-4)
- ఎఫెస్సులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 18:19)
- గ్రీసులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 20:3)
- ఫిలిప్పిలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 20:5)
- త్రోయలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 20:6)

**5. ఈ నిజమైన సమాజ స్థాపిత కేంద్రం సువార్త ప్రచారం.**

- యెరూషలేం నుండి (అ॥కార్య 1:4,8, యెషయా 2:2,3)
- అపోస్తలులు దీనికి పునాది వేసియున్నారు.(1.కొరింథి 3:10, ఎఫెస్సీ 2:20)
- అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు మాత్రమే సేవకులు.(ఎఫెస్సీ 4:13)
- భూదింగంతముల వరకు రక్షణార్థముగా ప్రకటించబడును. (అ॥కార్య 1:8, 13:47)

**6. సమాజమునకు ఇవ్వబడిన పేర్లు**

- నా సమాజము (మత్తయి 16:18)
- పరలోక రాజ్యము (మత్తయి 16:19)
- ఒకే ఒక్క సమాజము (ఎఫెస్సీ4:4)
- సర్వాధికారి సమాజము (అ॥కార్య 20:28)
- మెస్సీయ సమాజములు (రోమా 16:16)
- ఎలోహీం సమాజము ( 1.కొరింథి 1:2)
- ఎలోహీం మందిరము ( 1.తిమోతి 3:15)
- విశ్వాస గృహము (గలతీ 6:10)
- ఎలోహీం ఇల్లు (హెబ్రీ 3:6)
- జీవముగల ఎలోహీం సమాజం (1 తిమోతి 3:15)

**7. సమాజ సభ్యులను ఏమని పిలచిరి?**

- విశ్వాసులు (కొలస్సీ 1:1)
- శిష్యులు (మత్తయి 28:19, అ॥కార్య 6:1,7, 9:26,36,38, 14:20-22,28)
- మెస్సీయ అనుచరులు అ॥కార్య 11:26, 26:28, 1 పేతురు 4:16
- పరిశుద్ధులు(అ॥కార్య 9:41,రోమా 1:7,1.కొరింథి 1:2, 2. కొరింథి 1:1, ఎఫెస్సీ 1:1, ఫిలిప్పీ 1:1 కొలస్సీ 1:1)
- సహోదరులు (అ॥కార్య 1:15, గలతీ 1:2, కొలస్సీ 1:1)
- భక్తిపరులు (అ॥కార్య 10:1)
- ఎలోహీం ప్రియులు (రోమా 1:7)
- ప్రార్థించువారు (1.కొరింథి 1:2)
- ఎలోహీం సమాజము (2.కొరింథి 1:1, 1.థెస్సలో 1:1, 2.థెస్సలో 1:1)
  ఏర్పరచబడిన వారు, యాత్రికులు 1 పేతురు 1:1.

**8. ప్రభురాత్రి భోజనము (పస్కా) నీసాను 14వ తేదీన**

- మత్తయి 26:1-30, మార్కు 14:1-25, లూకా 22:1-23, యోహాను 12:1, 13:1-35, అ.కార్య. 12:4, 20:6, 1 కొరింథీ 11:23-31.

**9. ఇబ్బందుల్లో వున్న ఇతర సమాజములకు సహాయము చేయుట.**

- అ.కార్య. 11:27-29, 12:25, 1 కొరింథి 16:1-6, 2 కొరింథి 8:1-24, 9:1-15.

**10. బాప్తీస్మము**

- యషువ మెస్సీయ నామమున ముంచి ఇచ్చుట. అ.కార్య 2:38, 10:48, 22:16.

**11. పండుగలు :** (లేవీ 23:5, 6-8, 9-21, 23-25, 26-32, 33-35, 39-44, 36+39, యోబు 24:1)

- పస్కా (ప్రభురాత్రి భోజనము) మత్తయి 26:1-30, మార్కు 14:1-25, లూకా 22:1-22, యోహాను 12:1, 13:1-35, అ.కార్య. 12:4, 20:6, 1 కొరింథి 11:23-31.
- పులియని రొట్టెల పండుగ : అ.కార్య 12:3, 20:6, 1 కొరింథి 5:8
- పెంతెకోస్తు పండుగ : అ.కార్య 2:1, 20:16, 1 కొరింథీ 16:9
- జ్ఞాపకార్థ శృంగధ్వని : 2 థెస్స 4:16
- పాప ప్రాయశ్చిత్తార్థదినము (ఉపవాసదినము) అ.కార్య. 27:9
- పర్ణశాలల పండుగ (గుడారాల పండుగ) యోహాను 7:2-14,37 అ.కార్య. 18:21 ఇంగ్లీషు బైబిల్లో చదవండి.
- అంత్యమహాదినము యోహాను 7:37.

**12. పలకరింపు :**

- షలోం (మీకు సమాధానము కలుగును గాక) లూకా 10:5,6 లూకా 24:36

# త్రిత్వము యొక్క చరిత్ర

(గత సంచిక తరువాయి)

కలుగజేసిన వానికినీ కలిగిన వానికినీ మూలము లేక ఆధారము ఒకటేనని అద్వితీయుడు అనెడి ఇంగ్లీషుపదము (Begotten ) యొక్క భావమైయున్నది, గనుక తండ్రి అనెడి వ్యక్తి వలన కుమారుడను రెండవ వ్యక్తి కలిగియున్నాడని మీరు ఒకవేళ భావించియుంటే కలుగజేసిన తండ్రికిని కలిగించబడిన కుమారునికిని మూలము లేక ఆధారము ఒకటేనని వాక్యము ఋజువుచేయుచున్నది, ఈ కారణమునుబట్టి తండ్రి ఒకరు, కుమారుడుగా వచ్చినవాడును ఒకటేనని, లేదా కుమారుడుగా కనబడుచున్నవాడు అదృష్యుడైన తండ్రియేనని ఋజువు చేయబడుచున్నది.

ఇంకొక ఉదాహరణను చూద్దాం. యోహాను సువార్త 4:24 నందు "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను." అని యషువమెస్సీయ చెప్పియున్నాడు. దీని భావమేమిటి? దేవుడు శరీరమును ధరించుకొనిరాని క్రితము ఆయన ఆత్మయై యున్నాడు. ఆత్మయైయున్న ఆ దేవునినే పితరుల దేవుడని ఇశ్రాయేలీయులు ఒప్పుకొనిరి, ఆరాధించిరి. ఇప్పుడు లూకా సువార్త 1:35 వాక్యమును చదువుదాము "దూత-పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ము కొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును." అనికలదు, కన్యమరియ గర్భముద్వారా భూలోకమునకు వచ్చిన యషువమెస్సీయ మరియ, యోసేపుల రక్తమును పంచుకొని రాలేదని మనము వాక్యముద్వారా నిర్ధారణచేయబడినాము. అయితే గర్భములో కుమారుడుగా ఉద్భవించడానికి కారణమైనది ఏది?పరిశుద్ధాత్మ లేక సర్వన్నతుని శక్తికదా? కాబట్టి యషువమెస్సీయ అనగా సర్వోన్నతుని శక్తిలేక ఆత్మ. దేవుడు అనగా ఏమిటి? దేవుడు ఆత్మ.

అదృశ్యుడైన దేవుడును, శరీరధారియై వచ్చిన యషువమెస్సీయను కేవలము ఒకే ఆత్మ గనుక తండ్రియు కుమారుడును ఇద్దరు వ్యక్తులు ఎలా అవుతారు? అదృశ్యుడైన ఆత్మయైన దేవుడే శరీరధారియైన కుమారుడుగా వచ్చియున్నాడు. కాబట్టి యషువే తండ్రియనెడి వాస్తవమును మీా రెందుకు అంగీకరించలేరు?

తండ్రి అనెడి పదమును యషువమెస్సీయ ఉపయోగించుటలో గల రహస్యము, మర్మము ఏమైయున్నదో వాక్యప్రకారము మీాకు తెలియజేయుటలో నా చివరి ప్రయత్నము చేయుదును. ఈక్రింది ప్రవచనములను చదివి మనస్సు నందుంచుకొనండి.

కీర్తన. 118:22 "ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి మూలకు తల రాయి ఆయెను." అని రాజును ప్రవక్తయైన దావీదు ప్రవచించియున్నాడు.

యెషయా. 8:14-16. "అయితే ఆయన ఇశ్రాయేలు యొక్క రెండు కుటుంబములకు (యూదా, ఇశ్రాయేలువారికి) ఒప్పుకున్న వారిని సమాజమునుండి వెలివేయుదు మనియు పరిసయ్యులు శాసనము చేయగా-మెస్సీయ వచ్చినప్పుడు ఇంతకంటె గొప్ప కార్యములు చేస్తాడా? అని చెప్పు అనేకులు యషువనందు విశ్వసించుట, అధికారులలో కూడ అనేకులు యషువనందు విశ్వాస ముంచడమనేది పరిసయ్యులకు చిక్కుగాను, సమస్యగాను తయారైనది, ఈ విధముగా యషువ వారికి చిక్కువల అయినాడు, కాబట్టి గమనించండి, ఇశ్రాయేలీయులకు తగులు రాయిగాను, అభ్యతంరము కలిగించుబండగాను, బోనుగాను, చిక్కువలగాను ఉన్నవాడు యషువమెస్సీయ.

అతిప్రాముఖ్యమైన విషయానికి వచ్చినాము. జాగ్రత్తగా చదవండి. యషువమెస్సీయ అభ్యంతరము కలిగించు బండగా ఇశ్రాయేలీయులకు

ఉన్నదని యెషయా, 8.14-16 నందు ఉన్నది కదా! అభ్యంతరము కలిగించు బండగా ఉండునట్లు యషువ ఉపయోగించిన మాటఏదో ఎప్పుడైననూ యోచించితివా? యషువమెస్సీయ ఉపయోగించిన తండ్రి అనెడిమాటయే ఇశ్రాయేలీయులకు అభ్యంతరము కలిగించు బండగా అయినది, ఇతడు మానవుడైయుండి దేవుడొక్కడే మాకు తండ్రి అని భావించు కొంట్టున్న యూదుల యెదుట నన్ను చూచినచో తండ్రిని చూసినట్టే ననియు, నేను తండ్రియొద్ద నుండి వచ్చానని యు చెప్పి, మాటి మాటికి తండ్రి, తండ్రి అనెడి మాటపలికి యూదులకు వెర్రెక్కించినాడు. యషువమెస్సీయను సిలువ వెయునంతటి యూదులను ప్రోత్సాహపరచినది తండ్రిఅనెడి పదము యషువమెస్సీయ ఉపయోగించి యుండనియెడల యూదులు యషువ మెస్సీయను సిలువవేసి యుండేవారు కారు, అన్యజనాంగమునకు రక్షణ వచ్చియుండేదికాదు. అందుకే యెషయా. 8:16 వాక్యప్రకారము ప్రవచనము నెరవేర్పగా ప్రమాణపు బోధగా, యషువ తండ్రి మరియొక వ్యక్తి ఉన్నాడన్నట్ట మర్మముగా బోధించియున్నాడని నమ్ముదుము. యెషయా ప్రవచించిన ప్రకారము ఇది ముద్రించబడిన బోధ, ఇదేవిధానములో మర్మముగా బోధించుటకే యషువమెస్సీయ శిష్యులకు అప్పగించబడినది, అందుకే శిష్యులు కూడ వారి బోధలో తండ్రియనియు, కుమారుడనియు మాటలు ఒకేదేవుని గూర్చి ఉపయోగించి మర్మముగా బోధించారు. అందుకే 1కొరింధీ 2:7 నందు దేవునిజ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము, ఈజ్ఞానము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించాడని అపోస్థలుడైన పౌలు భక్తుడు చెప్పిన కారణమైయున్నది.

ఇశ్రాయేలీయులచే విసర్జించబడిన యషువమెస్సీయ అనురాయి నిజమునకు ఎవరైయున్నది?మూలరాయి యైయున్నది. మూలరాయి లేక మూలమైన వాడు.(ORIGIN) అనగా పితరులదేవుడు లేక యావెయైయున్నాడను మాట నిర్వివాదమైనది, యోహాను సువార్త 1:11.ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను, ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు. ఆయన స్వకీయులనగా ఎవరు? ఇశ్రాయేలీయులు. ఇశ్రాయేలీయుల యొద్దకువచ్చిన ఆయన ఎవరు? యోహాను. 1:4-9 వరకు చూచినచో ఇశ్రాయేలీయుల మధ్యకు వచ్చినవాడు నిజమైన వెలుగైనదేవుడు శరీరంలో వచ్చాడు, లేక మండుచున్న పొదలో మోషేకు దర్శన మిచ్చిన ఉన్నవాడను. అను వాడను అనిచెప్పిన దేవుడైన యావెయే. ఆయనే పితరుల దేవుడు లేక మూలరాయియైయున్నాడు. తండ్రి యనెడి యషువ ఉపయోగించిన అభ్యంతరపు మాటను బట్టి ఏ మహిమా స్వరూపియైన దేవునియందు విశ్వాసముంచారో ఆదే దేవుణ్ణి యూదులు నిరాకరించారు. వెలుగైన దేవుడు శరీరధారిగా భూలోకమునకు వచ్చునపుడు, యూదులు ఆయనను నమ్మక, నిరాకరిస్తారనెడి విషయమును ముందుగనే యెరిగిన దేవుడు ఇశ్రాయేలీయుల కన్నులను మూయించివేయమని యెషయా ప్రవక్తతో చెప్పియున్నాడు. (యెషయా 6:9-12 చదువుకొనుము) యషువమెస్సీయే పితరుల దేవుడైన యావెయని లేక తండ్రియని గ్రహింపకుండునట్లు నిద్రమత్తుగల ఆత్మవారిమీద దేవుడే ఉంచిన కారణమును బట్టియూదులు యషువను నిరాకరించియుండవచ్చును. చదువు వారు గ్రహించుకొనండి యషువమెస్సీయ తండ్రియా లేక కుమారుడను మరొక వ్యక్తియా? అనెడి సమస్య యూదులకు చెందినది లేక యూదులకే పరిమితమైనదియని మీరు గ్రహించుకొనండి, ఈ విషయము మనస్సు నందుంచుకొని క్రింద వివరించే విషయమును అర్ధముచేసికొనండి.

ఇప్పుడు కీర్తన. 118:22 వచనమైన దావీదు ప్రవచనమును ఆలోచిం దాము. "ఇల్లుకట్టువారు నిషేదించినరాయి మూలకు తల రాయిఆయెను." ఇల్లుకట్టువారు కూడ ఈ రాయిని నిషేధించారట, ఇల్లుఅనగా ఏమిటి? అనెడిది మొదట మీరుగ్రహించాలి, తెలిసికోవాలి, యషువమెస్సీయ రక్తములో తమ పాపములు కడుగుకొని శుద్ధినిపొంది, లోకపునటనకు దూరముగాఉండి దేవునికొఅకు తమ్మును తాము ప్రత్యేక పరచుకున్నవారితో కూడినదానినే దేవునిఇల్లు లేక సంఘము అని అంటాము, యషువమెస్సీయ ముఖ్యమైన మూలరాయిగా మొదటి ఇంటిని లేక సంఘమును కట్టడానికి పేతురు భక్తుడు, యషువమెస్సీయ దయను పొందినట్టు మత్తయి. 16:18-19లలో మీరు చూడగలరు లోకములో పేతురు ప్రసంగముద్వారా వేరుపడి పాపక్షమాపణ నిమిత్తము ప్రభువైన యషువమెస్సీయ నామమున బాప్తిస్మము పొందిన 3000 మందియే. ఇల్లు అనగా సంఘమో కాదో మరొక ఉదాహరణను మీరుచూడండి, "యషువమెస్సీయ ముఖ్యమైన మూలరాయియైయుండగా అపోస్తులులును ప్రవక్తలను వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు, ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలమమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరుకూడ అత్మమూలముగా దేవునికి నివాసస్థలమైయుండుటకు కట్టబడుచున్నాదు. ఎఫెసి. 2:20-22మీ దేహములు మెస్సీయకు అవయవము లైయున్నవని మీరెరుగరా? మీదేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? 1 కొరింధీ .6:15,19 , ధైర్యమును నిరీక్షణవలని ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టిన యెడల మనమే ఆయన ఇల్లు, హెబ్రీ. 3:6 కాబట్టి అనుమానమునకు అవకాశముగా కూడుకున్న దేవుని సమాజమునే సంఘమని లేక ఇల్లుఅని అందురని పూర్తిగా మీరు ఇప్పుడు ఎరుగుదురు. ఇల్లుఅనగా రక్షించబడిన విశ్వాసులు కూడుకొను సమాజమని వాక్యమునుండి మనము బోధించబడినాము. ఇప్పుడు ఇల్లుకట్టువారు అనగా ఎవరోమనము నేర్చుకొనవలసియున్నది, రోమన్ కేధలిక్ అనుయిల్లుకట్టినవాడు కానిస్టేంటైన్, లూధర్, బాప్టిస్ట్ అను ఇంటినికట్టినవారు కాల్విన్, జ్వింగ్లీ మొదలగువారు అలాగే మెధడిస్ట్ అను ఇంటిని, పెంతెకొస్థు అను యింటిని కట్టుటకు కారకులైనవారు కొందరున్నారు. దేవుని ఇల్లు అని వీలుపడదు. కారణమునుచెప్పుదును, భూలోకములో ప్రస్తుతానికి కనిపించే నానావిధములైన మందిరాలు వాక్యప్రకారమైన దేవుని ఇండ్లుకావు, వీటిని క్రైస్తవ మతశాఖ సంఘము లందుము. వీటన్నిటి యందునూ అపోస్థలుడైన పేతురు చేత బోధించబడిన మొదటిసంఘ నియమములు లేనేలేవు. పేతురు ప్రసంగములో మొట్టమొదట మారుమనస్సును గూర్చియు, రెండవదిగా పాపక్షమాపణ నిమిత్తము యషువమెస్సీయ నామమున బాప్తిస్మమును (తండ్రికుమార పరిశుద్ధాత్మఅను బిరుదులలో బాప్తిస్మముకాదు) గూర్చియు, మూడవదిగా పరిశుద్ధాత్మఅను వరమును గూర్చియు, నాల్గవదిగా మూర్ఖులగు యీతరము వారికి వేరై రక్షణకొనసాగించుటయు బోధించారు. ఇప్పుడు లోకములో ఉన్న మతశాఖ సంఘాలలో పేతురు దేవునిమూలముగా పలికిన ఈ సూత్రములు బోధించడానికి జాగ్రత్తపడక పోగా, ఎవరిబుద్ధికి తోచినట్టువారు బోధించుకొంటూ మొదటి సంఘపునాదులకు మించి వేరు పునాదులు వేసికొని మనుష్యుల పారంపర్య ఆచారపుబోధలను ప్రవేశపెట్టినారు.

క్రీ॥శ॥ 325 సంవత్సరంలో రోమాచక్రవర్తి కానిస్టెంటైయిన్ అనువాడు అన్యుల ఆచారమైన త్రిత్వసిద్ధాంతాన్ని రోమా క్రైస్తత్వములోనికి ప్రవేశపెట్టినాడు. రోమాన్ కేథలిక్ నుండి వేరు పడ్డామని చెప్పుకొంటున్న లూథరన్ సంఘము మొదలు మిగిలిన అన్ని క్రైస్తవ మతశాఖలవాళ్ళూ తండ్రి, కుమార పరిశుద్ధాత్మ అను ముగ్గురు ప్రత్యేక దేవుళ్ళ కలయికయైన దేవత్వమును ఒప్పుకొని కేథలిక్‌ల వలె దేవుని జనాంగము కానివాళ్ళయి పోయారు. కాబట్టి పాఠకులు యిప్పుడు గమనించండి యషువమెస్సీయకు వేరుగా ఒక తండ్రి ఉన్నాడనెడి ఆలోచన మతశాఖ సంఘములన్నియూ, కేథలిక్ సంఘము నుండి నేర్చుకున్నారు. తండ్రి కుమార పరిశుద్ధాత్మ అను ముగ్గురు మతశాఖ సంఘనాయకులు వారి ఆలోచనను అనుసరించి బైబిలు చూసి వాటిభావము నెరుగక, వినే సంఘసభ్యులను చెరుపుటకు తండ్రి కుమార పరిశుద్ధాత్మయను ప్రత్యేక వ్యక్తులు దేవత్వములో ఉన్నారని బోధించుచున్నారు. దైవప్రత్యక్షతలేని సంఘనాయకుల బోధవిని యషువమెస్సీయకు మరొక తండ్రి ఉన్నారని మీరు నమ్ముచున్నారు, తండ్రినిగూర్చి మీరు ఎరిగినది ఎంతయోకొంత ఆలోచించుకొనుట మేలు.

కాబట్టి భూలోకమునందు యషువమెస్సీయకు నివాసగృహమైన మెస్సీయ సంఘము అనుదానిని కట్టవలెనని ప్రయత్నించిన మతశాఖ నాయకులు దైవప్రత్యక్షత లేనివారైనందునను పరిశుద్ధాత్మ లేనివారై నందునను యషువమెస్సీయ అనగా పితురుల దేవుడైన యావెగా ఎరుగక, అంగీకరించక, సంఘము అను శరీరమునకు యషువమెస్సీయే శిరస్సు అని గ్రహించక కేవలము యషువమెస్సీయ అనగా దేవత్వములో రెండవ వ్యక్తి మాత్రమేనని చెప్పి చులకనగా ఎంచి మూలరాయియైన (పితురుల దేవుడైన యావెను) యషువను యూదులు నిరాకరించినట్టే, మెస్సీయ శరీరమనే యింటికి పునాదిరాయి యైన యషువమెస్సీయను మతశాఖ నాయకులు విసర్జించినారు. దేవుడైయుండి, కుమారుడుగా వచ్చిన యషువమెస్సీయకు దేవుని స్థానాన్ని యివ్వలేక, కుమారుడనే స్థానమును కల్పించి దేవుని వెక్కిరించుచూకూడ మెస్సీయ సువార్తికులుగా. అయితే యషువమెస్సీయ యీ మతశాఖ సంఘములు మార్గమునుండి తొలగిపోయిన కారణమును బట్టి ఆయా సంఘ శాఖలలోనికి ఆతురముగా వెళ్ళెడి సభ్యులకు సరియైన మార్గమును చూపించలేరనియు, గమ్యమును చేర్చలేరనియు ఆయా సంఘసభ్యులు తెలిసికొనగలిగిన యెడల, మతశాఖ సంఘములలోనుండి బయటికి వచ్చి అపోస్థుల బోధను అంగీకరించగలిగిన యెడల ఎంతోమేలు, లేని యెడల మతశాఖ నాయకులను గాని, ఆ మతశాఖ సంఘ సభ్యులకుగాని దేవుని ఉగ్రత తప్పించుకొనుటకు మరొక మార్గమంటూ లేకపోవచ్చును.

## కుమారుడు ఎవరై ఉంటారు?

యషువమెస్సీయ దేవత్వములో రెండవ వ్యక్తియనియు, తండ్రి అనబడెడు మరియొక దేవునిచేత భూలోకమునకు పంపబడిన రెండవ వ్యక్తియనియు క్రైస్తవులంతా భావించి, యషువమెస్సీయ ఎందుకు కుమారుడుగా పిలువబడినాడో, ఎప్పటివరకు ఆయన కుమారుడను పాత్రను నిర్వహించియున్నాడో క్రైస్తవులకు ఆలోచించే పనిలేకుండా ఉంది, అయితే ఇంతకూ యషువమెస్సీయ కుమారుడు కాదంటారా? అని మీరు నన్ను ప్రశ్నించవచ్చును. యషువమెస్సీయ కుమారుడుగా భూలోకమునకు వచ్చియున్నాడని నేనుమీకు బదులు చెప్పుదును, అయితే మతశాఖ క్రైస్తవులుగా మీరు నమ్మినట్టు యషువమెస్సీయ దేవత్వములో రెండవ వ్యక్తియని గాని దేవత్వములేని కుమారుడుగాని కానేరదని దృఢముగా సాక్ష్యమివ్వగలను. యిప్పుడు కుమారుడనగా నేమో మీరు తెలిసికొనునట్లు వ్రాయుదును.

1.యెషయా. 9:6."ఏలయనగా మనకు శిశువు పుట్టెను, మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజము మీద రాజ్యభార ముండెను........" యషువమెస్సీయ శరీరమును ధరించుకొని భూలోకమునకు రాకముందే లేక దేవుడు మహిమాస్వరూపిగా ఉన్నప్పుడే మనకు శిశువు పుట్టాడు అని యెషయా ప్రవచించాడు. యషువమెస్సీయ పరలోకములో పుట్టి, పెరిగి భూలోకమున పుట్టుటకు 500 సంవత్సరములకు ముందే పుట్టాడు అని యెషయా ఎందుకు చెప్పుచున్నాడు?

2.అయితే యషువమెస్సీయ ఎక్కడపుట్టాడు? చూడండి యోహాను సువార్త 1:1,14 వాక్యములు, ఆదియందు వాక్యముండెను అని కలదు,1:14 నందు వాక్యము యషువమెస్సీయ అని కలదు, వాక్యము అను ఈ మాట హెబ్రూభాష యందు మెమ్రాఅని కలదు. మెమ్రా అను హెబ్రూమాటకు దేవుడు అని భావము, ఇప్పుడు గమనించండి వాక్యము అనగా మెమ్రా లేక దేవుడు అని భావము. అంతేగాని వాక్యమనగా దేవుని యొద్ద ఉండిన కుమారుడని భావముకాదు.

(For the WORD-Memra used in the Targums or Hebrew paraphrases for God)

రెండవదిగా వాక్యము అనుమాటను గ్రీకునందు లోగోస్ అందురు,

(For the WORD-LOGOS used in the Greek which means THOUGHT) లోగోస్ అనుమాటకు "ఆలోచన" అని భావము. వాక్యము అనగా ఆలోచన అని మనము గ్రహించినాము. యిప్పుడు దీనిభావమును గ్రహించండి, దేవుడింక తన స్థానమును, స్థితిని మార్చుకొని కుమారుడుగా భూలోకమునకు రానిక్రితము రక్షకుడుగా భూలోకమునకు వెళ్ళి, సర్వమానవుల పాపము నిమిత్తము తన శరీరమునే బలియాగము చేయుదునని తన మనస్సులో తాను ఊహించు కొనుటలో తాను కుమారుడైనాడేతప్ప తాను తన ఉనికి నందు కేవలము దేవుడై యుండెను. యెషయాకు తన ఆలోచన ముందుగా దేవుడై యుండెను. యెషయాకు తన యింక పుట్టక ముందు మనకు శిశువు పుట్టేను అని ప్రవచించాడు. కాబట్టి యషువమెస్సీయ ఆలోచనలోనే కుమారుడుగాని ఆయన (మెమ్రాలేక ) దేవుడై యున్నాడు.

3.పై రెండు సందర్భములనూ మేము నమ్మము అని మీరు చెప్పి నట్లయితే, యీ మూడవ విషయముకూడ ఆలోచించాలి. యోహాను. 4:24 వాక్యప్రకారము దేవుడు ఆత్మయైయున్నాడు, లూకా. 1:34-35 వాక్యముల ప్రకారము పరిశుద్ధాత్మ లేక సర్వోన్నతుని శక్తి మరియు గర్భములో శిశువుగాఎదిగి కుమారుడుగా భూలోకమునకు వచ్చినట్టు ఋజువగుచున్నది. ఆత్మయైన దేవుడు మరియ గర్భములో శరీరము ధరించుకొని భూలోకము నకు వచ్చియుండగా యషువమెస్సీయ ఆదికాండమునుండే కుమారుడుగా దేవునితో ఉన్నాడని మీరు ఎలానమ్ముచున్నారు? యషువమెస్సీయ నిత్యుడగు కుమారుడని ఏ వాక్యాధారమును బట్టి ఋజువు చేయగలరు?

4. ప్రకటన 1:18"నేను మొదటివాడను జీవించువాడను, మృతుడనైతిని గాని ఇదిగో యుగ యుగములు సజీవుడనైయున్నాను." ఈ మాట మృత్యువును జయించి తిరిగిలేచిన ప్రభువైన యషువమెస్సీయ తన శిష్యుడైన యోహానునకు చెప్పియున్నాడు మొదటివాడను కడపటివాడను అని చెబితే మనము అనుమానములో పడతామేమోనని ఎరిగిన యషువప్రభువు- మృతుడనై తిరిగిలేచిన నేనే మొదటివాడను కడపటివాడను అనిచెప్పి ధృవపరచినాడు. మొదటివాడను కడపటివాడను నేనే లేక ఒక్కడినేనని యషువమెస్సీయ సాక్ష్యమిచ్చారు?యషువమెస్సీయ వాడవైతే లేక ఆయన గొఱ్ఱెవైతే ఆయన సాక్ష్యమును నమ్మగలవు.

ఇప్పుడు యషువమెస్సీయ ఎందుకు కుమారుడని పిలవబడినాడో ఈక్రింది యివ్వబడిన వివరణను చదివి గ్రహించండి, మనుష్య కుమారుడు అనుపేరు యషువమెస్సీయకు గలదు. కాబట్టియషువమెస్సీయ మానవుడేనని అందువా? మానవుడు కానేకాడు.యషువమెస్సీయ గనుక మానవుడైతే ఆయనను నమ్ముకొనుటలో యే ఒక్కరికినీ ప్రయోజనము ఉండదు. మనుష్యుని పోలికలో పుట్టాడు గనుకను, ఆకారమందు మనుష్యుడుగా కనుపించాడు గనుకను, రక్తమాంసములలో పాలివాడైనాడు గనుకను యషువమెస్సీయ మానవుడుగా పిలువబడినాడే తప్ప ఆయన మానవుడుకాదు. శరీరములో దిగివచ్చిన దేవుడే. (ఫిలిప్పీ. 2:7-8, హెబ్రీ. 2:15, కొలస్సి. 2:9)

దావీదు కుమారుడు అనుపేరు యషువమెస్సీయకు గలదు. ప్రభువైన యషువమెస్సీయను దావీదు కన్నాడా? లేదే. అయితే యషువమెస్సీయ ఎందుచేత దావీదు కుమారుడైనాడు? యషువమెస్సీయ శరీరమునుబట్టి దావీదు వంశావళిలో పుట్టాడుగనుక దావీదుకుమారుడు అను బిరుదు కలిగినది.(రోమా. 1:7) పరిశుద్ధాత్మపూర్ణుడై దావీదు ప్రవచించి యషువమెస్సీయ నాకు ప్రభువు లేక దేవుడు అని పలికినాడు గాన యషువమెస్సీయ దావీదునకు కుమారుడుకాదు మత్తయి,22:41-45,దావీదునకు ప్రభువును(వేరును) నేనే , దావీదునకు కుమారుణ్ణి చిగురును వంశావళిని బట్టి కుమారుని నేనే యని యషువమెస్సీయ స్వయముగా పలికిన సాక్ష్యమై యున్నది ప్రకటన,22:16, కాబట్టి యషువమెస్సీయ దావీదు కుమారుడు కాడు, దావీదు కుమారుడనేది యషువమెస్సీయకు కేవలము బిరుదైయున్నది.

యషువమెస్సీయకు దేవుని కుమారుడనే పేరుగలదు. ఒక విషయమును ఆలోచిందాము, దేవునికి కుమారుడుండుట సంభవమేనా? మానవులు కల్పించుకున్న దేవుళ్ళు, దేవతలకువలె దేవునికికూడ భార్య ఉండెనా? యషువమెస్సీయ అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడనియు, దేవత్వముయొక్క సర్వపరిపూరిత శరీరముగా మెస్సీయనందు నివసించుచున్నదనియు, యషువమెస్సీయ దేవుని మహిమయొక్క తేజస్సును ఆయన తత్వముయొక్క మూర్తిమంతము నేయున్నాడని. వాక్యము తెలియ జేయుచుండగా (కొలస్సి. 1:15 2:9, హెబ్రీ. 1:3,4) యషువమెస్సీయ దేవుని కుమారుడని ఎట్లు ఋజువగును? అయితే దేవునికి కుమారుడుండుట అసంభవము, యషువమెస్సీయ దేవుని కుమారుడు కాడా? ఎంతమాత్రము కాడు, కానేరడు. మృతులలోనుండి పునరుద్ధానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగాను నిరూపించబడినాడు. దేవుడు ఆత్మయైయున్నాడు. యషువమెస్సీయ ఏమూలంగాపుట్టాడు? పరిశుద్ధాత్మద్వారా పుట్టినాడు. ఈ కారణమును బట్టి యషువమెస్సీయ దేవుడౌతాడు తప్ప దేవుని కుమారుడు కానేరడు. మృతమైన తన శరీరమును తనకు తానుగా తిరిగిలేపుకొనిన కారణమును బట్టి యషువమెస్సీయ దేవుడౌతాడు తప్ప-దేవుని కుమారుడు కానేరడు. పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడతాడని దూత ప్రకటించిన మాట నెరవేరునట్లు ఆయన-దేవుని కుమారుడని పిలువబడివాడే తప్ప యషువమెస్సీయ దేవుని కుమారుడు కాడు, దేవుడే. (రోమా, 1:7, లూకా, 1:35).

## మీ దురనుమానములు- బైబిలు సమాధానములు

### 1. అదికాండము, 1:1 నందు త్రిత్వములేదా?

జ. ఆదికాండము 1:1 నందు దేవుడు అని తెలుగులోనికి అనువదించబడిన మాట, హెబ్రూభాషలో ఎలోహిం అని ఉన్నదట. ఎలోహిం అనగా దేవుళ్ళు అని బహువచనము వచ్చుచున్నందున దేవుళ్ళు అంటే తండ్రి కుమార పరిశుద్ధాత్మలను ముగ్గురు వ్యక్తులుగాక యింకెవరైయుంటారులే అని మీరు ఊహించుకొని ఆదికాండము 1:1 నందు త్రిత్వమున్నదని భావించు కొంటున్నారు. ఎలోహిం అనగా ముగ్గురు వ్యక్తులు అనుటకు వాక్యాధారము లేదని మొదట గ్రహించు కొనవలసియున్నది, రెండవ విషయము గమనించండి. YHVH ro YHWH, అనునట్టి అస్పష్టపు మాటగా ఉంది. YHVH అను మాటకు కొన్ని అక్షరములు కలుపగా తయారైనదే యావె అను పదము అని మీరు తెలిసికొనవలసియున్నది. యావె అనగా

తనంతటతానుగా ఉన్నవాడు అని అర్ధము తనకు తానుగా ఉన్నవానికి యావె అని పేరుండగా, యావె అను నామములో భూలోకమునకు బయలుపరచు కున్నాడు, ఉన్నవాడు, బయలుపర్చుకున్నవాడు ఒకేఒక్కడు నిర్వహించే రెండుపాత్రలై యున్నందున ఎలోహిం (దేవుళ్ళు) అను బహువచనము వాడబడింది, అంతేగాని ఎలోహిం అనగా ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు దేవత్వములో ఉన్నార నెడిభావము ఎంతమాత్రమూరాదు, ఇది మీ దురనుమానమే.

## 2. ఆదికాండము. 1:26-27 నందు త్రిత్వములేదా?

జ. దేవుడు- మనస్వరూపమందు మనపోలికె చొప్పున నరులను చేయుదము, దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను, ఆది. 1:26 నందు మన స్వరూపము, మనపోలికె చొప్పున అని ఉంది కాబట్టి త్రిత్వము ఉన్నదంటున్నాము? మన స్వరూపమందు నరులను చేయుదమని చెప్పిన దేవుడు తన స్వరూపమందు ఎందుకు నరులను చేసినట్టు? మన అనగా తన అని ఎట్లగునో చెప్పండి. మనము అనగానే ముగ్గురే ముగ్గురు అని చెప్పుటకు వాక్యాధారము లేదుకదా! తండ్రియైన దేవుడు-కుమారుడైన దేవుడు - పరిశుద్ధాత్మయైన దేవుడు, ఈ ముగ్గురూ కలసి మానవుణ్ణి చేయడానికి ఆలోచించారనియు, మానవుణ్ణి చేవుడు తన ఊపిరి ఊదాడనియు కొందరు కల్పించి విచిత్రమైన విపరీతమైన విశ్వాసాన్ని మనుష్యులలో సృష్టించుచున్నాదు. తన స్వరూపములో మానవుని చేసాడనియు దేవుడైన యావెయే జీవవాయువును ఊదగా నరుడుజీవాత్మ ఆయెను అనియు(ఆది. 1:27,2:7) కలదే. నరునిచేయుట ఒకే దేవుడు నిర్వహించిన కార్యముగా వాక్యము నిర్ధారణ చేయుచున్నది. ముగ్గురు వ్యక్తుల ప్రమేయము కేవలము కల్పితము, ఒక వేళ త్రిత్వ సిద్ధాంతు ఊహించి, కల్పించినట్లు ఆదినుండి ముగ్గురు దేవత్వముగల వ్యక్తులు ప్రత్యేకముగా ఉండి యున్నట్లయితే - ముగ్గురు వ్యక్తులని బైబిలుగ్రంథము ఋజువు చేయుచున్నదా? ప్రత్యేక వ్యక్తులుగా చెప్పబడుచున్న మా ముగ్గరమూ ఒకే ఉన్నాము అని ముగ్గురు దేవుళ్ళలో యే ఒకరైనా చెప్పినట్టు వాక్యము ఋజువు చేయుచున్నాదా? చూపించండి, నరుని నిర్మించి, నాసినారంధ్రములలో జీవ వాయువును ఊదిన యావె అనగా ముగ్గురు వ్యక్తులు అని ఋజువు చేయగల వాక్యము గాని, వ్యక్తులుగాని ఉంటే బయటికి వచ్చి మీ వాదన వినిపించండి. ప్రకటనగ్రంథము. 13:8 వాక్యమును చదువుదం. "భూనివాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల యొక్క జీవ గ్రంథముందు ఎవరిపేరు వ్రాయబడలేదో వారు, ఆమృగమునకు నమస్కారము చేయుదురు." ఈ వాక్యములో గొఱ్ఱెపిల్లగా పోల్చబడినవాడు యషువమెస్సీయ గదా! భూమికి పునాది వేయబడినపుడే యషువ మెస్సీయ వధించబడినాడట. లేక సిలువ మరణముయొక్క శ్రమను అనుభవించినాడట. భూమిమీద మానవుని చేయకమునుపు, మానవుడు కీడైననూ మేలైనను యింక చేయకమునుపు, మానవుని ఆరంభమేలేనప్పుడు, యెషువ మెస్సీయ ఎందుకు చనిపోయినట్టు? ఎక్కడచనిపోయినట్టు? ఎప్పుడైనా ఆలోచించావా? జగత్తుకు లేక భూమికిపునాది, వేయబడినపుడే ఆయన కార్యములన్నియూ సంపూర్తియైన్నవి అని హెబ్రీ. 4:3 వాక్యము తెలియజేయుచున్నది. భూమికి పునాది మానవుని నిమిత్తముగాక దేవదూతలను సృష్టంచినపుడే వేయబడినది, లూసీఫర్ తిరుగుబాటుద్వారా ఆభూమి జలప్రళయముతో ముంచివేయబడి నీటిలో తేలుతూఉన్నట్టు ఆదికాండమునందు ఉన్నదికదా! ఇప్పుడు ఒక్కొక్కటే గమనించండి. దేవదూతలకు పురుషులవంటి ఆకారముండినట్లు, దేవదూతలను పురుషులను ఉద్దేశించి పిలిచినట్టు- అతడు - అనిసంభోధించినట్టు వాక్యమునందు కలదు, మానవుని ఏ ఆకారములో ఆయన భూలోకమునందలి మానవుల మధ్యకువచ్చి మానవుల నిమిత్తము సిలువ మరణమునకు అప్పగించబడవలయునో ఆయన ఊహలో ఆయన ఎరుగును. ఎందుకనగా జగత్తుకు పునాది వేయబడినపుడే సృష్టయొక్క కార్యక్రమమంతా ఆయన ఆలోచనలో సంపూర్తిగా ఉద్దేశించియున్నాడుగదా? (హెబ్రీ. 4:3 ప్రకారము) గనుక దేవదూతలను చేసిన పురుషుని ఆకారములోనూ, మానవ రక్షణార్ధము తానుధరించుకొని రాబోవుచున్న శరీరాకారములోనూ, నరుని నిర్మించ బూనినపుడు దేవదూతలను ఉద్దేశించి మనస్వరూపమందు, మన పోలికె చొప్పున నరుని చేయుదుమనీ యావె పలికియున్నట్టు వాక్యప్రకారము గ్రహించ గలుగుచున్నాము. మన పోలికెలో నరుని చేయుదుమా? అని దేవుడు ప్రశ్నించియుండినట్టయితే- ఏమో ఒక వేళ తన తోటి దేవుళ్ళ సలహా తీసుకోడానికి యావె అలా అన్నాడేమోనని తలంచియుండేవారము, మన పోలికె చొప్పున నరులను చేయుదమా అని ఆయన అనలేదు, నరులను చేచుదము అనెడి తన నిర్ణయమును తనకు తానుగా ఇతరులతో చెప్పుచున్నట్టు వాక్యము అర్ధమగుచున్నది. దేవుడు తన దూతలతో ఆది. 1:26 నందలి మాటచెప్పినట్టు వాక్యములో లేదుకదా? అని మీరు నన్నుడగవచ్చును, యావె, మిగిలిన యిద్దరి దేవుళ్ళతో సంప్రదించినట్టు వాక్యములో ఎలాగైతే గోచరించుటలేదో అలాగే ఫలానా దూతల పేర్లుపెట్టి ఆయన వారితో మాట్లాడినట్టుకూడ స్పష్టముగా లేదు గాని దేవుడు ఎక్కడ ఉండినా ఆయన దూత పరివార ముండితీరుతుంది అని చెప్పుటకు ఋజువులు అక్కరలేదు. నరుని చేసినవాడు ఒకే ఒక్కడైన యావె మన అనెడి పదము ముగ్గురు దేవుళ్లు లేక త్రిత్వము అనెడి కేథలిక్ రూపకల్పనకు ముడిపెట్టి ఆదికాండము 1:26 నందు త్రిత్వమున్నదను కొనుట మీ ఆలోచన, నిర్ణయములోని పొరపాటే తప్ప ఆ వాక్యమునందు త్రిత్వము లేదని గ్రహించుకొనుము.

## 3. ఆది. 11:6-7 వచనాల్లో త్రిత్వము లేదా?

జ. "అప్పుడు యావె- ఇదిగో జనము ఒక్కటే, వారి కందరికి భాష ఒక్కటే, వారు యీ పని ఆరంభించినారు. ఇకమీదట వారు చేయదలచు ఏపనియైనను చేయకుండ వారికి ఆటంకమేమియు నుండదు. గనుక మనము దిగిపోయివారిలో ఒకమాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను." బాబెలు గోపురమునుగూర్చి యావె మాట్లాడిన సందర్భమిది. దీనియందు త్రిత్వమున్నదని ఎందుకు భావించుచున్నారు? మనము దిగిపోయి అనెడిమాట ఉన్నది గావున- మనము US- అని కనబడగానే ముగ్గురు వ్యక్తులు లేక తండ్రి కుమార పరిశుద్ధాత్మయను ముగ్గురు వ్యక్తులే మాట్లాడుకున్నట్టు భావించుచున్నారు. వాక్యముయొక్క భావమును, వాక్యము వ్రాయబడిన విధానమును పరిశీలిందాము, నరులకుమారులు కట్టిన గోపురము చూడ దిగివచ్చిన వారెవరు? యావె (ఆది11:5 బాగుగా చూడ దిగివచ్చిన వారెవరు? యావె (ఆది11:5 బాగుగా చూడుము.) భూజను లందరిభాషను తారుమారుచేసిన వారెందరు? యావె. (ఆది. 11:9 చదువుకొనండి)

ఇప్పుడు మరొక వచనముయొక్క అమరికను గమనించండి, మనము దిగిపోయి వారిలో ఒకనిమాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను. (మనము దిగిపోదము అని అనుకొని వారు ముగ్గురు వ్యక్తులైయుంటే-అనుకొనిరి- అనెడి బహువచనముండాలి అలాగు లేదుకదా?) యావె అనగా ముగ్గురు వ్యక్తులా? చెప్పండి. యావె పలికిన మనము అనెడి మాట దేవదూతలను ఉద్దేశించియే నని చెప్పుకొనవచ్చును, ఎందుకనగా దేవుడు తానుగా ఎచ్చటకు బయలుదేరినా దూత పరివారము ఆయనను వెంబడించుట సామాన్యమైన సంగతి గనుక పనిగట్టి వ్రాయనవసరము లేదు. మీరు గ్రహించునట్లు ఒక ఉదాహరణ వ్రాయుదును. రాష్ట్రపతి, ప్రధానమంత్రి మొదలగు నాయకులు ఏయే స్థలాలకు తరలి వెళ్ళుచున్నారో వారి కార్యక్రమమును గూర్చి పత్రికలలో ప్రచురిస్తారు తప్ప ఫలానా ఒస్తాదు, ఫలానా యోధుడు అంగరక్షకుడుగా వారిని వెంబడించారు అని మాత్రము ఎన్నడూ ప్రచురించరు. అలాగే దేవుని కార్యక్రమములో దూతలు, దేవునితో ఉంటూనే ఉంటాయి, కనుక పనిగట్టి దేవదూతలను ఉద్దేశించియే ఆదికాండము. 11.6-7 వచనాలు దేవుడు పలికినాడని వ్రాయనవసరములేదు. ఈ విషయమును ఈ క్రింది సందర్భములలో స్పష్టమగును.

## 4. ఆదికాండము. 18:1-3 వచనాల్లో త్రిత్వము లేదా?

జ : " మరియు మమ్రేదగ్గరనున్న సింధూరపవనములో అబ్రాహాము ఎండవేళ గుడారపు ద్వారమందు కూర్చుని యున్నప్పుడు యావె అతనికి కనబడెను అతడు కన్నులెత్తి చూచినప్పుడు ముగ్గురు మనుష్యులు అతని ఎదుట నిలువబడియుండిరి. అతడు వారిని చూచి గుడారపు వాకిటనుండి వారిని ఎదుర్కొనుటకు పరిగెత్తి నేలమట్టుకువంగి ప్రభువా నీకటాక్షము నామీదనున్న యెడల ఇప్పుడు నిదాసుని దాటిపోవద్దు"

ఇచ్చుట తండ్రి కుమార పరిశుద్ధాత్మయను ముగ్గురు ప్రత్యేక వ్యక్తులయొక్క సిద్ధాంతము ఋజువగుతుందని ఎందుకు భావించు కొంటున్నారు? అబ్రాహాముకు ముగ్గురు వ్యక్తులు కనిపించారు కాబట్టి దేవుడనగా ముగ్గురు వ్యక్తులేనని ఋజువు చేసుకొంటున్నారు. అయ్యా! నా అనుమానమిది- అబ్రాహాముకు ముగ్గురు వేర్వేరు వ్యక్తులు ఎవరికి వారు ప్రత్యేకముగా కనబడియుండగా ముగ్గురిలో ఒకడు, ఒకనిలో ముగ్గురు, ముగ్గురూ ఒకటే అని మీరెందుకు భోధించుచున్నారు? ఇప్పుడు అబ్రాహామునకు కనబడిన ముగ్గరి సంగతి పరిశిలించెదము. ముగ్గురు వ్యక్తులు కనబడగా అబ్రాహాము వారిని ఏమని సంభోధించాడు?

**ప్రభువా!** అని సంభోధించాడు. (అది. 18:3)

గుడారపు ద్వారమందు కూర్చుని అబ్రాహాము ఎవరిని చూసాడు?

గుడారపు ద్వారమందు కూర్చుని యున్నపుడు యావె అతనికి (అబ్రాహామునకు) కనబడెను.

అబ్రాహాముకు ముగ్గురు వ్యక్తులు కనబడితే, **ప్రభువా** అని ఒక్కడినే సంభోధించి మిగిలిన యిద్దరినీ ఎందుకు నిర్లక్ష్యపెట్టినట్టు? ముగ్గురు తనయెదుట నిలబడి యుండగా అబ్రాహాము యావెను మాత్రమే చూడడమేమిటి? మిగిలిన యిద్దరూ అతనికి కనబడలేదా? యావెతో వచ్చిన మిగిలిన యిద్దరూ ఎవరు? ఎందుకు అబ్రాహము యావెతో సమానముగా వారిని సంభోధించలేదో, సాగిలపడులేదో పరిశీలించెదము, ప్రభువైన యావెతో భూలోకమునకు దిగివచ్చిన ఆమిగిలిన యిద్దరూ దేవునియొక్క దూతలు. దేవునితోకలసి ఆయన దూతలు రాపడమనేది సహజమైన సంగతి, అందుకే యావెయు, మరియిద్దరు దూతలు అబ్రాహాముకు కనబడిరి అని వ్రాయబడి యుండలేదు.

సొదొమ గొమొఱ్ఱాలను అగ్ని ద్వారా నాశనము చేయునట్టి పని కొఱకు యావె తన దూతలను తిసికొని వచ్చెను. వాక్యము యొక్క సందర్భమును చూసినచో మన అనుమానము స్పష్టము చేయబడును, తీరిపోవును, ఆదికాండము. 18:33 మరియ19:1 చూడగా ఈ క్రింది విధముగా ఉన్నది.

1, యావె అబ్రాహాముతో మాటలాడుట చాలించి వెళ్ళిపోయెను.

2. అబ్రాహాము తనయింటికి తిరిగివెళ్ళెను.

3. ఆది. 18:22 ప్రకారము- ఆమనుష్యులు (లేక దేవదూతలు) అక్కడనుండి తిరిగి సొదొమ వైపుగా వెళ్ళిరి, అబ్రాహాము యింక యావె సన్నిధిని నిలిచియుండెను. అనగా అబ్రాహాము యింకనూ యావెతో మాటలాడుచున్నప్పుడే, ఆయన దూతలు సొదొమ తట్టునడచి వెళ్ళడము అబ్రాహాము చూసాడు.ఆది19:1 చూడుము- ఆ సాయంకాలముందు ఆయిద్దరు దేవదూతలు (అనగా అబ్రాహాము, యావెతో మాటలాడుచుంగా సొదొమ వైపుగా నడచివెళ్ళిన ఆయిద్దరు దూతలు) సొదొమ చేరునప్ప టికి......అనికలదు, కాబట్టి యావెతో వచ్చిన యిద్దరూ కేవలము దేవదూతలని సందేహించకుండ, అనుమానించకుండ నిర్ధారణ చేసికొన వచ్చును. కాబట్టి దుర్నీతి చేత సత్యమును అడ్డగించి త్రిత్వము అను కల్పితాన్ని మనుష్యుల హృదయములో స్థిరపరయాలనెడి దురాత్మబలము గలపనివారే ఆదికాండము 18:1-3 వచనాల్లో త్రిత్వమున్నదని చెప్పగలరు తప్ప దేవుని ఆత్మగలవారు చెప్పరు, చెప్పజాలరు.

## 5. యెషయా. 6:8 నందు తిత్వము లేదా?

జ. యూదా దేశమును పాలించిన రాజైన ఉజ్జియా మృతినొందిన సంవత్సరమున యెషయా ప్రవక్తకు దేవుని దర్శనము కలిగినది, అత్యున్నమైన సింహాసనమునందు ప్రభువు ఆసీనుడైయుండగా యెషయాచూచెను.(1:1) ఇచ్చుట అత్యున్నతమైన సింహాసనమందు యెషయా - ఒకే సింహసనమును, దానిపై ఆసీనుడైయున్న ఒకే ఒక ప్రభువును మాత్రమే చూసినాడు తప్ప ఒక్కనిలో ముగ్గురినిగాని, ముగ్గురైయున్న ఒక్కడినిగాని చూడలేదని గమనించవలసియున్నది 13 వచనములుగల ఈ అధ్యాయములో దేవుడైన యావెను ఒకే ఒక వ్యక్తిగా యెషయా సంభోధించి నాడనుటకు ఋజువుగా 6:1+2+3+9+11 ఈ ఐదు వచనలలో ఆయన HE అను పదములు కనబడును. ఆయన అనగా- వారు కానేరరని గ్రహించవా? దూతలు- యావె పరిశుద్ధుడని స్ధుతించాయి, ఆయన అని దూతలుకూడ సంభోధించాయి యావె అనగా ముగ్గురు ప్రత్యేక వ్యక్తులా? నేను ఎవని పంపెదము అని చెప్పలేదు సుమా, యెషయా చూచిన దర్శన దృశ్యములో ఎవరెవరు ఉన్నారో నీవు ఊహించుకుంటే మా నిమిత్తము అనెడిమాట ఎవరిని ఉద్దేశించి పలికినాడో అర్ధమగుతుంది, దర్శనములో యావె, దూతలు, యెషయా కనబడుచున్నారు, అక్కడ ఉన్న యావె, దూతలను ఉద్దేశించి మానిమిత్తము అనెడిమాట పలుకకపోతే, మరోయిద్దరు దేవుళ్ళు ఎక్కడున్నారు? మానిమిత్తము అంటే త్రిత్వము మాత్రము కాదని గ్రహించుకొనుము.

## 6. మత్తయి 3:16-17 నందు త్రిత్వము లేదా?

జ. యషువ బాప్తిస్మముపొందిన వెంటనే నీళ్ళలో నుండి ఒడ్డునకు వచ్చెను, ఇదిగో ఆకాశము తెరువబడెను, దేవుని ఆత్మపావురము వలె దిగి తనమీదికి వచ్చుటచూచెను. మరియు-ఇదిగో ఈయనే నా ప్రియకుమారుడు, ఈ యనయందు నే నానందించుచున్నానని యెకశబ్ధము ఆకాశమునుండి వచ్చెను. ఆకాశమునుండి స్వరము వచ్చినందున, పరిశుద్ధాత్మ పావురపు ఆకారములో యషువ తలమీద వ్రాలినందున, స్వరము తండ్రియని, యషువ- కుమారుడనియు పరిశుద్ధాత్మ - మూడవవాడనియు భావించి యిచ్చుట తండ్రి, కుమార, పరిశుద్ధాత్మయను ముగ్గురు ప్రత్యేక వ్యక్తులు ఉన్నారని అనేకులు బలపర్చుకొంటున్నారు. నా ప్రియకుమారుడు అను స్వరము యోహాను తప్ప ఇంకెవ్వరునూ వినియుండలేదు. యెషయా. 42:1 నందు తాను తన ప్రవక్తద్వారా ముందుపలికించిన మాట నెరవెరునట్లు దేవుడు ఆ స్వరమును ఆకాశము నుండి రాజేసినాడు. పావురపు ఆకారములో పరిశుద్ధాత్మ యషువ తలపై వ్రాలడముకూడ యోహాను తప్ప ఇంకెవ్వరునూ చూడలేదు శరీరధారియై వచ్చిన యషువే- కన్యక ద్వారా పుట్టడమే పరిశుద్ధాత్మవలన పుట్టిన వాడై యుండగా, యషువే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చు తండ్రియైన దేవుడైయుండగా, యషువతలపై వ్రాలడమేమిటి? పనిశుద్ధాత్మ మూడవవ్యక్తి కావడమేమిటి? యషువే మెస్సీయ అను సూచనకొఱకే పరిశుద్ధాత్మ పావురము ఆకారములో యషువ తలపై వ్రాలినట్లు యోహాను చూసాడు ఆ సంఘటన సూచనయే తప్ప వాస్తవము కాదు. ఎందుకనగా విధేయులైనవారికి పరిశుద్ధాత్మను అను గ్రహించు యషువ మెస్సీయ మరొకరి ఆత్మచేత అభిషేకించబడవలసిన అవసరతలేదు. యెషయా,42:1 వాక్యము నెరవేరుటకే ఆ స్వరము వచ్చింది తప్ప తండ్రిఅనేడి మరొక వ్యక్తి ఎవరో పరలోకములో ఉండి మాత్రము మాట్లాడి యుండిలేదు ఎందుకనగా యెషయా గ్రంధము 54:13 వాక్యప్రకారము ఇశ్రాయేలీయులకు బోధించు నిమిత్తము శరీరధారిగా వచ్చినవాడు యావె యేనని గ్రహించుము. లూకా19:43 వాక్యప్రకారముశరీరధారిగా ఇశ్రాయేలీయులను దర్శించినవాడు ప్రభువు లేక యావె. యావెయే- యషువమెస్సీయగా భూలోకములో ఉండినట్లయితే పరలోకం ఖాళీ అయిపపోయిందా? అని కొందరడుగుచున్నారు? ఇట్టిమూర్ఖులు- దేవుడు సర్వవ్యాప్తి OMNI PRESENT గనుక ఒక చోటనుండి సమస్తమునూ నిర్వహించగలడు అని గ్రహించవలెను, యషువ భూమి మీద ఉండి మేఘములలో నుండి ఎలాగు తనమాట వినిపించగలడు? అని కొందరడుగుచున్నారు. దీనివిషయము రెండు ఉదాహరణలు ఆలోచించండి. మనిషిని నోటితో మాట్లాడించుకుండ- యంత్రము ద్వారా వాని మనస్సులోని మాటలను కనుగొంటున్నారు. ఒక వ్యక్తి మాటలను టేపులోనికి ఎక్కించి గాలిలోనికి ఒదులుతుంటే రేడియో అతడి మాటలను మనకు వినిపిస్తుంది-అంతేగాని రేడియోలో మనిషిదూరి మాట్లాడుటలేదు కదా? ఇలాంటి కార్యములు మానవులమైన మనకే సాధ్యమైనయెడల, భూలోకములో ఉన్న యషువ మేఘములోనుండి తన మాట వినిపించలేడా? ఈ ఉదాహరణలు మీరు నమ్మలేని యెడల మరొక వాక్యమును చూపుదును."మీరు ఏకాలమందైనను ఆయన స్వరము వినలేదు, ఆయన స్వరూపము చూడలేదు" అని యోహాను 5:37 నందు యషువ చెప్పి యుండెను. ఏకాలములోను ఎవరూ తండ్రి స్వరము వినలేదు అని యషువ చెప్పినపుడు మత్తయి 3:16-17 సందర్భములో మేఘములో నుండి మాట్లాడినది తండ్రియేనని ఎట్లునమ్మగలరు? ఋజువుచేయగలరు? కాబట్టి మత్తయి. 3:16-17 నందు త్రిత్వము లేక ముగ్గురు ప్రత్యేక వ్యక్తులున్నారనెడి నమ్మకము వాక్యవిరుద్ధము.

## 7. మత్తయి సువార్త 28:19 త్రిత్వము లేదా?

జ. "కాబట్టి మీరు వెళ్ళి, సమస్తజనులను శిష్యులనుగా చేయుడి, తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు." ఈ వచనమును చూచి అనేకులు అర్ధరహితమగా బాప్తిస్మపు కార్యక్రమమును జరిగించుచున్నారు! అపోస్తుల కార్యములు 2:38 నందు యషువ మెస్సీయ నామమునందు బాప్తిస్మము పొందవలయునని పేతురుగారు ఆజ్ఞాపించారు. మేము శిష్యులు చెప్పినది చేయము యషువమెస్సీయ చెప్పినదే చేయుదుము అని అనేకులే అంటున్నారు ఈ రెంటిలో ఏది చేయవలయునో నేర్చుకొనెడి ముందు బాప్తిస్మముయొక్క భావము, దాని అవసరతను గూర్చి నేర్చుకొనవలయును. బాప్తిస్మమును ఎందుకుచేయాలి?

1. బాప్తిస్మము అనగా - నీతిని నెరవేర్చుట - మత్తయి,3:15,
2. బాప్తిస్మము అనగా- ఆజ్ఞను నెరవేర్చుట - మార్కు. 16:16,
3. బాప్తిస్మము అనగా- క్రొత్తజన్మ - యెహాను,3:3-5,
4. బాప్తిస్మము అనగా- పాపములను కడిగివేసికొనుట- అ॥కా॥22:16,

బాప్తిస్మము రక్షించదు అని అనేకులు బోధిస్తున్నారు. ఇది కేవలము సాదృశ్యము మాత్రమేనని అంటున్నారు. గాని రక్షణకార్యములో మారుమనస్సు మొదటియు, బాప్తిస్మము రెండవదియు నైయున్నది. బాప్తిస్మము రక్షించును అని 1పేతురు. 3:20 నందలి వాక్యము ఋజువు చేయుచుండగా మార్కు.16:16, యోహాను 3:3-5 వాక్యములు అదే భావమును యిచ్చునూ మనలను హెచ్చరించుచున్నవని గమనించ వలయును.

బాప్తిస్మము అను కార్యమును ఎలానెరవేర్చాలి అనెడి పద్ధతిని గూర్చిమీరు ఆలోచించిన యెడల అపోస్థులు బాప్తిస్మపు కార్యమును నెరవేర్చకముందేమాదిరిగా, బాప్తిస్మమిచ్చు యోహాను, మారుమనస్సు నిమిత్తము తనయొద్ద బాప్తిస్మము పొందవచ్చిన వారికి యోర్దాను నదిలో, ముంచడపు బాప్తిస్మమునుయిచ్చి క్రమమైన పద్ధతిని స్థాపించాడు,

బాప్తిస్మమునుయిచ్చి క్రమమైన పద్ధతిని స్థాపించాడు, యషువమెస్సీయ కూడ యోహాను ద్వారా ముంచడపు బాప్తిస్మమునే పొంది మనకు మాదిరి చూపినాడు మార్కు 1:9 యోహాను 1:26–27, లూకా. 3:21, మత్తయి, 3:13–16, కాబట్టి ముంచడము అనెడి క్రియకు మించి వేరేపద్ధతులను ఉపయోగించి యిచ్చినవి బాప్తిస్మములు కానేకావు.

బాప్తిస్మముయొక్క అంతర్భావమేమో చూసెదము. రోమా పత్రిక 6:1–9 వచనములను పరిశీలించినయెడల బాప్తిస్మమనగా నేమో గ్రహించవచ్చును,

1. బాప్తిస్మము అనగా మెస్సీయతో కూడ సిలువవేయుబడుట. రోమా 6:6
2. బాప్తిస్మము అనగా మెస్సీయతో కూడ చనిపోవుట – రోమా. 6:8,
3. బాప్తిస్మము అనగా మెస్సీయతో కూడ పాతిపెట్టబడుట. –రోమా. 6:4,
4. బాప్తిస్మము అనగా మెస్సీయతో కూడ జీవించుట –రోమా, 6:9,

కాబట్టి బాప్తిస్మము అనగా మారుమనస్సు పొందిన ఒకవ్యక్తి యషువమెస్సీయ యొక్క సిలువశ్రమ, చనిపోవుట, తిరిగిలేచి జీవించుట యను అనుభవములోనికి వ్యక్తిగతముగా ప్రవేశించుటను, యషువతో సన్నిహితుడుగను జీవించుటను చూచించుచున్నది. మత్తయి 28:19 ప్రకారము తండ్రి, పరిశుద్ధాత్మలు సిలువవేయబడలేదు, చనిపోలేదు, పాతిపెట్టబడలేదు, తిరిగి జీవించలేదు కాబట్టి బాప్తిస్మము తండ్రి పరిశుద్ధాత్మలతో కాదు, యషువమెస్సీయతోనే ఐక్యపరచును అందును బట్టియే ఆయన నామములోనికి బాప్తిస్మ మియ్యవలయునని శిష్యులు నొక్కి చెప్పవలసి వచ్చింది.

ఇప్పుడు బైబిలుగ్రంథమునందు బాప్తిస్మములు ఏవిధముగా యిచ్చియుండిరో పూర్తిగా పరిశీలనగా చేసిన తరువాత మత్తయి 28:19 వివరించుకుదాము.

1. పెంతెకోస్థు పండుగదినమున పేతురు ప్రసంగము ద్వారా 3000 మంది యూదులు యషువమెస్సీయ నామమున బాప్తిస్మమును పొందిరి. అ॥కా॥ 2:38.
2. సమరయులు యషువమెస్సీయ నామమున బాప్తిస్మము పొందిరి. అ॥కా॥8:12–16
3. ఇటలీ పటాలపు కొర్నేలీ అన్యజనాగమునుండి యషువను అంగీకరించగా, అతడు ఆ యింట కూడినవారు– ప్రభువైన యషువమెస్సీయ నామమున బాప్తిస్మమును పొందవలయునని పేతురుచేత ఆజ్ఞాపించబడిరి. అ॥కా॥10:45,
4. ఆది సంఘమును హింసించిన సౌలు యషువమెస్సీయ నామమును బట్టి ప్రార్థించి బాప్తిస్మము పొందెటద్వారా తన పాపములను కడిగివేసి కొనెను,అ॥కా॥ 9:18,22:16.
5. రోమా పట్టణమునందలి ఆది సంఘము ప్రభువైన యషువమెస్సీయ నామములోనికి బాప్తిస్మము పొందిరి. రోమా 6:3

అ॥కా॥19:1–6, పౌలు భక్తునిచేత ఎఫెసు పట్టణమందు కుగొనబడిన బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు అపోస్థుల కార్యములు 2:38 వాక్య ప్రకారము యషువమెస్సీయ యొక్క మరణ, పునరుద్ధానముల అనుభవములోనికి బాప్తిస్మమును పొందక మారుమనస్సు కొరకైన బాప్తిస్మమును మాత్రము పొందియుండిరి. పాపక్షమాపణ కొరకైన బాప్తిస్మము యొక్క అర్ధమును వారికి బోధించగా ఒప్పించ బడివారై పాపక్షమాపణ కొరకు వారు రెండవమారు ప్రభువైన యషువ నామమున బాప్తిస్మము పొందిరి.

1కొరింథీ,1:12–13, వచనములలో కొరింథీ సంఘమునకు మూడుప్రశ్నలు వేయబడినవి, (ఎ) మెస్సీయ విభజించబడినాడా? (బి) పౌలు మీకొఱకు సిలువవేయబడినా? (సి) పౌలు నామమున మీరు బాప్తిస్మమును పొందితిరా? పౌలు భక్తుడు బాప్తిస్మము విషయములో దేవుని నామమును ఎత్తుటలో, కొరింథీ సంఘమునకు పౌలు కాలమునందు పాపక్షమాపణ నిమిత్తము ప్రభువైన యషువ నామమున బాప్తిస్మముల నిచ్చునటుల మనకు గ్రాహ్యామౌచున్నది. 1కొరింథీ. 6:9–11 వరకు గల వాక్యములలో పౌలు ఇలాగు వ్రాయుచున్నాడు. “మీలో కొందరు అట్టివారై యుంటిరిగాని, ప్రభువైన యషువమెస్సీయ నామమున మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి పరిశుద్ధ పరచబడినవారై నీతి మంతులుగా తీర్చబడితిరి.” కొరింథీ సంఘము నిశ్చయముగా పాపక్షమాపణ నిమిత్తము ప్రభువైన యషువమెస్సీయ నామమున బాప్తిస్మమును పొందియున్నట్టు నిశ్చయముగా నమ్మబడుతుంది.

గలతి 3:27, మెస్సీయ యషువలోనికి బాప్తిస్మమును పొందిన మీరందరు మెస్సీయను ధరించుకొని యున్నారు అని పౌలు వివరించుట గలతీ సంఘము ప్రభువైన యషువ నామమున బాప్తిస్మము పొందియున్నటుల గోచరమగుచున్నది.

కొలస్సి. 2:11–13,“మీరును, మెస్సీయ సున్నతియందు, శరీరేచ్ఛలతో కూడిన స్వభావమున విసర్జించి ఆయనయందు చేతులతో చేయబడిన సున్నతి పొందితిరి. మీరు బాప్తీస్మమందు ఆయనతో కూడ పాతిపెట్ట బడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచిరి” అని చెప్పి బాప్తిస్మమనగా పాతనిభంధన కాలపు సున్నతిగా పౌలు వివరించి చెప్పుట కొలస్సి సంఘము పాపక్షమాపణ కొఱకు ప్రభువైన యషువ నామమున బాప్తిస్మమును పొందియున్నట్టు రూఢి చేయబడుచున్నది.

దమస్కు పట్టణపు గేటువద్ద మహిమలో దర్శనమును చూచి యషువ మెస్సీయ్యే యావెయైయున్నాడని గ్రహించిన మీదట, నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మముపొంది నీపాపములు కడిగివేసి కొనమని అననీయ అను దైవజనుడి ద్వారా అ॥కా॥22:16 నందు హెచ్చరించబడినవాడై పాపక్షమాపణ కొరకు ప్రభువైన యషువనామమున బాప్తిస్మమును పొంది, సౌలు పౌలుగా మార్చబడినాడు. రోమా 6:3 వాక్య ప్రకారము పౌలుకూడ ప్రభువైన యషువనామమున బాప్తిస్మము పొంది యుండుటనుబట్టి క్రీస్తుయేసులోనికి బాప్తిస్మమును పొందిన మనమందరము అనిచెప్పి రోమా సంఘస్థులతో తననుకూడ కలుపుకొని బోధించియున్నాడు.

అపోస్తుల కాలమునందు బాప్తిస్మములు యిచ్చినట్టు ఉదహరించిన సందర్భములు బైబిలో అన్నిచోట్ల ప్రభువైన యషువ నామమున బాప్తిస్మము పొందియున్నట్టు మాత్రమే ప్రత్యక్ష ఋజువుగా కనబడుచున్నవిగాని మత్తయి 28:19 నందు ఉచ్ఛరించబడిన తండ్రి కుమార పరిశుద్ధాత్మయను బిరుదులలో బాప్తిస్మమును యిచ్చిన ఉదాహరణలు ఒకటికూడ లేదని గ్రహించుకొనుము.

అపోస్థులుగా ఉండుటకు పిలువబడిన శిష్యులద్వారా పరిశుద్ధాత్మ యొక్క నడిపింపులో వ్రాయబడిన పత్రికలన్నియూ 54 వ సంవత్సరము నుండి 96 వ. సంవత్సరపు మధ్య కాలములో వ్రాయబడినవి, లేక మొదటి శతాబ్ధము (వందఏండ్లు) ముగియకముందే వ్రాయబడినవి. 325 వ సంవత్సరము రోమా చక్రవర్తి కానిస్టెంటయిన్ ద్వారా అంగీకరించబడి శాసనముద్వారా బలవందముగా ఒప్పించబడుటద్వారా త్రిత్వము లేక తండ్రి కుమార పరిశుద్ధాత్మ యను దేవత్వమునందలి ముగ్గురు వ్యక్తులబోధ క్రైస్తత్వము లోనికి ప్రవేశించినట్టు ఋజువులు కనబడుచుండగా శిష్యుల ద్వారా వ్రాయబడిన పత్రికలలో త్రిత్వమున్నదనుకొనుట అమాయకత్వ మగును. అయితే ఒక విషయము తండ్రి కుమార పరశుద్ధాత్మయను మాటలు మాత్రము పత్రికలలో శిష్యుల ఉపయోగించారు. అయితే ఒక దేవుడు ముగ్గురు వ్యక్తులు అని యూదులు నమ్మినట్టు, పత్రికల్లో వ్రాసినట్టు చెప్పుట మాయగారడీ యగును కాబట్టి క్రొత్త నిబంధనలో త్రిత్వములేదు, మత్తయి 28:19 నందున్న వాక్యము త్రిత్వ బాప్తిస్మమును లేదని పైన యిచ్చిన ఉదాహరణ లన్నిటినిబట్టి చదవరులు గ్రహించెదరుగాక.

### 8. 2 కొరింథీ 13:14 నందు త్రిత్వము లేదా?

జ. “ప్రభువైన యషువమెస్సీయ కృపయు దేవునిప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక.”

అపోస్థులుడైన పౌలు కొరింథీ సంఘమునకు రెండవ పత్రిక వ్రాసి సంఘ మంతటినీ దీవించి పై విధముగా పలికినాడు. యషువమెస్సీయ యావె యని దమస్కు గేటువద్ద దైవ దర్శనము ద్వారా తెలిసికొని యూదా మతమును విడిచిపెట్టి మెస్సీయను వెంబడించిన పౌలు యూదుడుగా తాను ఎరుగని ముగ్గురు ప్రత్యేక వ్యక్తుల పేర్లతో కొరింథీ సంఘమును ఎట్లు దీవిస్తాడు? మీరు ఆలోచించవలసియున్నది.
చదువరులు గమనించండి కొరింథులో ఉన్న దేవుని సంఘమునకు తాను వ్రాసిన మొదటి పత్రికలో, మెస్సీయ విభజింప బడియున్నాడా? పౌలు మీకొఱకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మమును పొంతిరా? అని1:13–14 వాక్యములయందు పౌలు భక్తుడు అడుగు చున్నాడు. సిలువవేయబడిన యషువను ప్రకటించుచుండిన పౌలు యషువమెస్సీయ నామమున బాప్తిస్మమును కొరింథీ సంఘమునకు యిచ్చిన పౌలు (అందరికీకాదు) ముగ్గురు ప్రత్యేక వ్యక్తుల సిద్ధాంతమును బట్టి కొరింథీ సంఘమును ఎట్లు దీవెనయిస్తాడో ఎప్పుడైనా ఆలోచించితిరా? 11 కొరింథీ. 13:14 చదవండి,

ప్రభువైన యషువమెస్సీయ కృప....యషువమెస్సీయను పౌలు ఏమని సంభోదిస్తున్నాడు? **ప్రభువని** ప్రభువనగ **యావె** అని అర్ధము. సమాధినుండి తిరిగిలేచిన యషువమెస్సీయ ఆయన ప్రభువేతప్ప యిక కుమారుడుకాదు. పరిశుద్ధాత్మ ఉంటే నే తప్ప ఎవడునూ యషువప్రభువని ఒప్పుకోలేడని 1కొరింథీ 12:3 వాక్యమునందు పౌలు తానే సెలవిచ్చి యుండగా ముగ్గురు వ్యక్తులని లేక త్రిత్వమని పౌలు ఒప్పుకున్నాడని ఒంకర మాటలెందుకు పలుకుచున్నారు? ప్రభువైన యషువమెస్సీయ ఒకరు దేవుడు మరొకరు కాదు గనుక ప్రభువైనయషువమెస్సీయ కృప దేవునిప్రేమ అని పలికినాడు. పరిశుద్ధాత్మ నడిపింపుకాలములో ఉన్నాము గనుక పరిశుద్ధాత్మ సహవాసము అని పలికినాడు. ఈ మొత్తం మాటలన్నీ ఒకే వాక్యములో విడదీయకుండా పలికినాడు, విభజించబడని ఒకే దేవుని నామములో బాప్తిస్మము పొందిన కొరింథీ సంఘస్థులను త్రిత్వ నామములో పౌలు ఆశీర్వదించాడని చెప్పి వాక్యమునకు మసిపూయుటకు మతశాఖవాళ్ళు పూసుకొనుట ఎంతో ఘోరము 11కొరింథీ 13,14 నందు త్రిత్వమున్నదను కొనుట వెఱ్ఱితనము.

### 9. 1 థెస్సలోనిక 5:23 నందు త్రిత్వము లేదా?

జ. “మీ ఆత్మయు శరీరమును జీవమును మన ప్రభువైన యషువమెస్సీయ రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడును గాక”
ఆత్మ జీవము, శరీరము ఈ మూడు కలసి త్రిత్వమట. కాబట్టి మానవుడు త్రియేకుడట. త్రియేకము. (ముగ్గురైయున్న ఒక్కడు) అని నిర్ధారించుకున్నారు. దేవుడనగా త్రిత్వము అనెడిది మానవుని ఊహా కల్పనయా? లేక దేవుడు ముగ్గురు వ్యక్తులై యున్నాడని వాక్యము ఋజువు చేయుచున్నదా?
పరిశీలించదము, ఆది. 2:7 దేవుడైన యావె నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదాగా నరుడు జీవాత్మ ఆయెను.

ద్వితి. 12:23,....అయితే రక్తమును తిననే తినకూడదు. భద్రము సుమీ, ఏలయనగా రక్తము ప్రాణము, Blood is life.
1. మంటినుండి తీయబడినది శరీరము, (ఆది. 2:7)
2. శరీరమునకు జీవమిచ్చేది రక్తము. (ద్వితి 12:23)
మాంసము లేకుండా రక్తములేదు, రక్తము లేకుండా మాంసము లేక శరీరము మన్నదు. జీవము, శరీరము అనునవి రెండు భాగములు కావు ఒకే ఒక్కటియై యున్నది మాంసమును రక్తము జీవింపచేయుచుండగా రక్తమాంసములుగల శరీరమును ఆత్మ జీవింపచేయుచున్నది.

శరీరము జీవము లేక ప్రాణము అను రెండింటికి ఆత్మ అను మూడవదానిని జోడించి త్రిత్వమును తయారుచేయడానికి ఆత్మ అనేది శరీరంలో భాగము మాత్రము కాదు, ఆత్మ అనేది దేవునిది దేవునిది దేవునికి సంబంధించినది మాత్రమే

ఆదికాండము2:7 వాక్యమును పరిశీలించుము నేలమంటి నుండి చేయబడిన నరునిలోనికి దేవుని జీవవాయువు ఊదబడినది, దానినే ఆత్మ అని మనము చదువుచున్నాము. నరునిలో ఉండి జీవింపజేయు చున్న దేవుని యొద్దకు మరలిపోతుంది. అనగా మానవునిలో కొంతకాలము ఉండి అంతరంగమును శోధించి మరల దేవుని ఆత్మ దేవునియొద్దకు చేరిపోతుంది,(సామె. 20:27, ప్రసంగి12:7) శరీరము, జీవము అను వాటికినీ దేవుని ఆత్మకును ఎట్టి పొత్తు లేదు అని అది ప్రత్యేకమైనదని మనకు వాక్యము తేల్చి చెప్పుచున్నది. ఆత్మ దేవునికి సంబంధించి నదైయుండి జీవము, శరీరము అను వాటితో కలియనపుడు ఆత్మ, జీవము, శరీరము అనునట్టి త్రిత్వము ఎట్లు తయారైనదో నాకు చెప్పండి,

జీవము లేక రక్తము, శరీరము అనునది ఒక దానికి మరొకటి వేరుగా లేవు గనుక రక్తమాంసములు అనగా ఒకటేగనుక మానవుడు ఒక్కడైయున్నాడని గ్రహింపతగును. ఒక వేళ మీరు ఊహించినట్టు రక్తము (జీవము) వేరు శరీరము వేరైయుంటే మానవుడనగా ఇద్దరై యుంటారు తప్ప మానవుడు ఎట్లు త్రిత్వమగునో, ముగ్గురగ్గునో ఆలోచించుము. కాబట్టి మత శాఖలవాళ్ళు వివరించినట్టు 1థెస్స 5:23 నందు త్రిత్వము లేనేలేదు, ఉన్నట్టు వాళ్ళు కల్పించి మీకునచ్చ జెప్పుచున్నారు.

దేవుని రాకడయందు ఆత్మ జీవము ప్రాణము నిందారహితము గాను, సంపూర్ణముగాను కాపాడబడవలయునని పౌలుచెప్పిన వాక్యము యొక్క భావమేమిటి? సామెతలు, 20:27 వాక్యప్రకారము నరుని ఆత్మ యావె పెట్టిన దీపము. అది అంతరంగము లన్నియు శోధించును. దేవుని ఆత్మ పరిశోధించడానికీ, దిద్దుబాటు చేయడానికీ శరీరంలో దేవుడు ఉంచాడు. అయితే దేవుని ఆత్మయొక్క దిద్దుబాటును, గద్దింపును హెచ్చరికను త్రోసివేసిన మానవుడు మనసాక్షియందు వాతవేయబడినవాడుగా మిగులుతాడు. అంతే తప్ప దేవుడు మనలో ఉంచిన తన ఆత్మ కళంకపర్చ బడు అవకాశములేదు. అంతరంగమందును, బాహ్యాశరీరమందును ఎట్టిలోపమునూ లేక పరిపూర్ణులముగా ఉండునట్లు దేవుని రాకడవరకూ కాపాడబడవలయునని చెప్పుటకే ఆత్మ, జీవము శరీరము నిందారహితముగా ఉండాలని పౌలు హెచ్చరించినాడు తప్ప మానముడనగా ముగ్గురు వ్యక్తులైయున్న ఒక్కడని చెప్పుటకు పౌలు 1థెస్స 5:23 వాక్యము చెప్పలేదనియు గ్రహించెదరుగాక.

### 10. 1 యోహాను. 5:6–7 వచనాల్లో త్రిత్వము లేదా?

**జ.** “నీళ్ళ ద్వారానూ, రక్తము ద్వారానూ వచ్చినవాడు ఈయనే, అనగా యషువమెస్సీయే ఈయన నీళ్ళతో మాత్రమే గాక నీళ్ళతోను, రక్తము తోను వచ్చెను, ఆత్మ సత్యము గనుక సాక్ష్యమిచ్చువాడు ఆత్మయే, సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా ఆత్మయు, నీళ్ళును, రక్తమును, ఈ ముగ్గురు ఏకీభవించి యున్నారు.”

ఈ మాటలు ఎందుకొఱకు వ్రాయబడినవనగా శరీరసంభంధ మైన యషువమెస్సీయ అను కుమారుని పుట్టుకను గూర్చి వ్రాయబడినవి, దానికి ఋజువులు చూడండి. 1యోహాను. 5:1 నుండి4వ. వచనము వరకూ చదివిన యెడల పుట్టియున్నాడు, పుట్టించిన వానిని, పుట్టినవానిని, పుట్టినవారందరూ, అనుమాటలను నాల్గుమారులు మనము చూడగలము. యషువమెస్సీయ దేవుని కుమారుడని సాక్ష్యమిచ్చిన వారెవరు? సాక్ష్యమిచ్చువాడు ఆత్మ దేవుడు ఆత్మయై యున్నాడు ఆత్మయైన దేవుడు రక్షకుడుగా భూలోకమునకు రాకముందే శరీరము ధరించుకొని మానవుడుగా అవతరించెదనని తనలో తాను అనుకొనెను. అందుకే ప్రకటన. 13:8 యందు జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్లయని వ్రాయబడింది, కన్యక గర్భవతియై కుమారుని కనును అని యెషయా ప్రవక్త ద్వారానూ, పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడ తాడని గాబ్రియేలు దూతద్వారాను ప్రకటించిన వారెవరు? ఆత్మయైన దేవుడు, (యెషయా, 7:14, లూకా. 1:35) యెషయా. 43:11–12 వాక్యముల ప్రకారము ప్రకటించిన వాడేరక్షించనవాడు, రక్షించినవాడే గ్రహింపజేసినవాడు, కాబట్టి దేవుని కుమారునిగూర్చి ఆత్మయై యుండినపుడు సాక్ష్యమిచ్చిన ఆ దేవుడే దేవుని కుమారునిగా భూలోకమునకు వచ్చి యున్నాడు, అంతేగాని ఆత్మయైన దేవుడు ఒకరునూ, శరీరధారియైన దేవుడు మరొకరునుకారు, ఈ వాక్యమును మీరంగీకరించని యెడల 1యోహాను. 5:10 వాక్యము చూడండి. దేవుని కుమారునియందు విశ్వాస ముంచువాడు ఆయన తనకుమారునిగూర్చి యిచ్చిన సాక్ష్యమును నమ్మడివాడు ఆయన అనగా దేవుడు లేక ఆత్మతన కుమారునిగూర్చి యిచ్చెడి సాక్ష్యము నమ్మవలెనట కుమారుడనగా ఎవరు?
ఆత్మద్వారా కలిగిన శరీరము, దేవుని నమ్మిడివాడు దేవుడగు తాను ధరించబోయెడి శరీరము నమ్మినివాడు ఎట్లు దేవుని నమ్మిన వాడగును? ఇమ్మానుయేలు అనగా అర్ధమేమిటి? దేవుడు మనతో ఉన్నాడు అని అర్ధము. GOD WITH US. అత్మయై యుండివ సాక్ష్యమిచ్చిన దేవుడే శరీరధారిగా వచ్చిన దేవుడు మత్తయి 1:21–23, సాక్ష్యమిచ్చిన దేవుడని యిప్పటికైనా ఒప్పుకుంటావా? ఆత్మ అనగా ఎవరో, ఆత్మయిచ్చిన సాక్ష్యమేమిటో వివరించాను. ఇప్పుడు నీళ్ళ తోనూ, రక్తముతోను యషువమెస్సీయ వచ్చినాడనగా అర్ధమేమిటో చూద్దాం, యషువమెస్సీయ రక్తమాంసములలో పాలివాడై నిజమైన మానవునిగా పుట్టాడు, మానవ మాత్రులెవరు పుట్టినా పుట్టుకకు ముందు స్త్రీ గర్భమునుండి రక్తము నీళ్ళు కారును. యషువమెస్సీయ పుట్టినపుడు రక్తము నీళ్ళు ద్వారా కుమారుడు బయటికి వచ్చాడు, దేవుని కుమారుడనగా దేవుడని ఆత్మ సాక్ష్యమిచ్చింది రక్తము, నీళ్ళు దేవుడు నిజమైన శరీరం ధరించుకు వచ్చాడని సాక్ష్యమిస్తున్నవి. సాక్ష్యమిచ్చు ఆత్మ, రక్తము, నీళ్ళు అను ఈ మూడు త్రిత్వముకాదు. 1 యోహాను. 5:20 చూడుము. యషువమెస్సీయ నిజమైన దేవుడను సత్యజీవమై యున్నాడు.

(త్రిత్వము యొక్క చరిత్ర అను పుస్తకము నుండి సేకరించడమైనది. రచయితకు కృతజ్ఞతలు – ఎడిటర్)

సంవత్సరం చందా రూ. 50/– లు పంపి పత్రిక అభివృద్ధి దోహదపడవలసింది కోరుచున్నాము.
ఎడిటర్ & పబ్లిషర్
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram
Editor Isaac E. Kusuma.© All rights reserved